నవభూమి
హైదరాబాద్
13 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజిలు:14
www.epaper.navabhoomi.in

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై

# చర్యలు తీసుకోండి

- రు.100 కోట్ల రూపాయల విలువ చేసే, బౌరంపేట్ కమాన్ కృత్వ చెరువు వద్ద అక్రమ నిర్మాణాలకు ఎంఆర్ఓ సహకారమన్న ఆరోపణలు
- ఎమ్మార్వోపై జిల్లా కలెక్టర్‌కు బిజెపి నాయకుల ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ఎన్ఓసి పొందిన నర్సింగ్ రావు పహనీలో లేకపోవడం ఆశ్చర్యం,?

బాచ్ పల్లిలో ఆకృతి కనేక్షన్ కు అనుమతి ఇచ్చిన హెచ్ ఎండిఎ సర్వే నెంబర్ 454,,4వందల గజాలు ప్రభుత్వం భూమిని ఆక్రమించుకుని ఆ ప్రొచ్ రోడ్డు గా చూపించడం పై హెచ్ ఎండిఎ సైట్ విజిట్ ఆఫిస్.సుదీర్ ప్రభుత్వం భూమిని అప్రోచ్ రోడ్డు కు చూపించడంపై అడిషనల్ కమీషనర్,బాచ్ పల్లి రెవెన్యూ అధికారులను కలిసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ బిజెపి నాయకులు కోలారు

అప్రోచ్ రోడ్ లేకుండా ఆకృతి కన్స్ట్రక్షన్ కు అనుమతిచ్చిన హెచ్ఎండిఎ

బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 454 ప్రభుత్వ భూములో 400 గజాల స్థలం ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని ఆకృతి కన్స్ట్రక్షన్ హెచ్ఎండిఎ నుంచి అక్రమ అనుమతులు పొందడం పై ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454లో 1.34 ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసే రక్షించాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ సైట్ విజిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఆకృతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్ లేకున్నా ప్రభుత్వ భూమిని అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడం పై అడిషనల్ కమిషనర్ కు తెలియజేయడమే కాకుండా బాచుపల్లి రెవెన్యూ అధికారులు కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ పై ఆకృతి కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరడం జరిగింది, ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే హైడ్రాకు అతి త్వరలోనే ఫిర్యాదు చేస్తామని ఆకుల సతీష్ మరియు పీసరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.సర్వే నెంబరు ఒకటి, భూమి మరొక దగ్గర (166అ/9)ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద అక్రమ రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్ ఓ సి పొందిన నర్సింగరావు అనే వ్యక్తి పాహనీలో నందు ఎక్కడ కూడా లేకపోవడం అదేవిధంగా 166/9 సర్వే నెంబర్ క్రీక్ స్కూల్ వద్ద రావడం అదేవిధంగా ఈ సర్వే నెంబర్ ఇంతకుముందే వేరే వారికి కేటాయించడం సర్వేనెంబర్ క్రీక్ స్కూల్ వద్దా,ఇటీవల కాలంలో కిలోమీటర్ దాటి తత్వ చెరువు వద్ద దర్జాగా రెవెన్యూ స్కెచ్, సర్వే లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా కత్వ చెరువు వద్ద (166/1) ఆక్రమించుకొని గతంలో రెండు సార్లు కూల్చిన, నిర్మాణ పనులు చేయడం కాకుండా షెడ్డు నిర్మాణం చేయడం పై అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం మే కాకుండా, నర్సింగరావు కేటాయించిన ఎక్స్ సర్వీస్ మెన్ కోట ఎన్ఓసి కాఫీ ఒరిజినల్ లేక నకిలీ దా అని పరిశీలించాలని,100 కోట్లా రూపాయల విలువ చేసే బౌరంపేట కమాన్ కత్వ చెరువు వద్ద ఆక్రమణ, అక్రమ నిర్మాణం పనులకు ఎమ్మార్వో సహకరించడంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

తక్షణమే స్పందించిన అడిషనల్ కలెక్టర్ నిర్మాణ పనులు కూల్చివేయాలని ప్రభుత్వ భూమి బోర్డు పెట్టాలని అవసరం అయితే కోర్టుకి కౌంటర్ ఫైల్ చేయమని 166/9 ఎన్వోసీని పరిశీలించమని దుండిగల్ ఎమ్మార్వో అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, పీసరి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద అక్రమ మరియు రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎన్ ఓ సి పొందిన ఇవి నర్సింగరావు అనే వ్యక్తి పాహనీలో నందు ఎక్కడ కూడా లేకపోవడం పాల్గొన్నారు.%ఔజూ%:11496/2024 హైకోర్టు తీర్పు నందు కూడా ఆర్డీవో కలెక్టర్ దీనిపైన పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకునే అవకాశం ఇచ్చిన ఎం దుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాలేని పరిస్థితి ఏర్పడింది.








## గాంధీ-కౌశిక్ రెడ్డి మధ్య

# మాటల యుద్ధం

- సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఘర్షణ వాతావరణం
- ఇరువురు ఎమ్మెల్యేల నివాసాల వద్ద ఉద్రిక్తత
- పాడి ఇంటిపై ఆరెకపూడి అనుచరుల దాడి
- రాళ్లు, టమాటలు, కోడిగుడ్లు విసిరిన అనుచరులు
- ఇంటి అద్దాలు, పూల కుండీలు ధ్వంసం
- చెప్పులు, కుర్చీలు విసిరిన బీఆర్ఎస్ నాయకులు
- ఎమ్మెల్యే గాంధీ సహా 30 మంది నాయకులపై కేసు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 12:** శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ నియామకం కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చు రేపింది. పీఏసీ చైర్మన్ గా నియామకమైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిల సవాళ్లు ప్రతి సవాళ్లతో రాజకీయ వాతావరణం వేడెక్కి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే గాంధీ ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించడంతో వివాదం మొదలైంది. దానికి ప్రతి సవాల్ గా కౌశిక్ రెడ్డి బ్రోకర్ గాడు, బచ్చాగాడు, దుర్మార్గుడు, చిల్లరగాడు అంటూ తీవ్ర పదజాలంతో కౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్యే గాంధీ విరుచుకుపడడంతో వివాదం తారాస్థాయికి చేరింది. 11 గంటలకు కౌశిక్ రెడ్డి నా ఇంటికి రాకుంటే నేనే ఆయన ఇంటికి వెళతానని ఎమ్మెల్యే గాంధీ ఛాలెంజ్ చేయడమే కాకుండా పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా కొండాపూర్ లోని రాజరాజేశ్వరీ నగర్ లో గల కొల్ల లగ్జూరిస్ గేటెడ్ కమ్యూనిటీ వద్దకు చేరుకున్నారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో సహా వంద మందికి పైగా అనుచరులతో కలిసి పోలీసులను తోసిపడేసి, గేట్లు బద్దలుకొట్టి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విల్లా వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే గాంధీ మద్దతుదారులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. పూల కుండీలు పగులగొట్టి ఇంటి అద్దాలు ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతుగా వచ్చిన వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్, రవీందర్ రెడ్డి, రోజా, పావని తదితరులు ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే గాంధీ అక్కడే బైఠాయించి కౌశిక్ రెడ్డి వచ్చేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ ఎమ్మెల్యే



గాంధీ ఇక్కడే బైఠాయించడంతో మరింత ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పరిస్థితి చేయి దాటి పోతుందని గమనించిన గచ్చిబౌలి పోలీసులు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి నార్సింగి పోలీసు స్టేషనుకు తరలించారు. ఎమ్మెల్యే గాంధీ, నలుగురు కార్పొరేటర్లు సహా మొత్తం 30 మందిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

కాగా ఎమ్మెల్యే గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే హరీష్ రావు, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నేతలు సైబరాబాద్ కమీషనరేట్ ముందు ధర్నా చేయడంతో గందరగోళానికి దారితీసింది. కేసు నమోదు చేశామని పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీ చూపించి వెళ్లిపోవాలని చెప్పిన అలాగే బైఠాయించారు. హత్యాయత్నం కేసు నమోదు చేసి ఎమ్మెల్యే గాంధీని అరెస్టు చేసిన తర్వాతనే ఇక్కడి నుండి వెళ్తామని భీష్మించడంతో బలవంతంగా రెండు పోలీసు వ్యాన్లలోకి ఎక్కించారు. అనంతరం అరెస్టు చేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులను పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం గచ్చిబౌలిలోని మాదాపూర్ డిసిపి కార్యాలయానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరుకుని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ల అరెస్ట్

- మొత్తం 30 మందిపై కేసు నమోదు
- సుమోటో కేసు నమోదు చేసిన పోలీసులు
- స్టేషన్ బెయిల్‌పై విడుదల

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 12:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ముగ్గురు కార్పొరేటర్లతో సహా మొత్తం 30 మంది నాయకులపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. సుమోటోగా తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో సహా 30 మందిని అరెస్టు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషనుకు తరలించారు. కొద్దిసేపటి తర్వాత స్టేషన్ బెయిల్ పై విడుదల అయ్యారు. ఎస్ఐ మహేష్ కుమార్ గౌడ్ ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సుమోటో కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

గురువారం కొండాపూర్ లోని రాజరాజేశ్వరి నగర్ వద్ద గల కోల్ల లక్సూరియా గేటేడ్ కమ్యూనిటీలోని విల్లా నెంబర్ 61లో నివసిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆయన అన్న ఆరెకపూడి ప్రసాద్, ఎమ్మెల్యే అనుచరులు 10 నుండి 12 వాహనాల్లో వచ్చారు. 60 నుండి 70 మంది ఎమ్మెల్యే అనుచరులు విధుల్లో ఉన్న పోలీసులను నెట్టివేసి అక్రమంగా గేటు దూకి లోపలికి చొరబడ్డారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దాడికి పాల్పడ్డారు. ముందస్తు పథకం ప్రకారం అక్కడికి చేరుకుని పూల తోట్లు పగలగొట్టి, కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే గాంధీ ఆయన సోదరుడు ఆరెకపూడి ప్రసాద్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, ఎమ్మెల్యే అనుచరులు బాలింగ్ గౌతమ్ గౌడ్, రాంపల్లి వెంకటేష్, గంధం రాములు, గంగాధర్ యాదవ్, కేతావత్ నరేష్, మేల శివ, రాధిక, మంజుల, చంద్రిక గౌడ్, అష్రఫ్, రఘునాథ్ రెడ్డి, మోహన్ గౌడ్ తో సహా మొత్తం 30 మందిపై 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టం 189, 191(2), 191(3), 61, 132, 329, 333, 324(4), (5), 351(2) రెడ్ విత్ 190 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి డిఐ కలాలి శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేయగా ఎస్ఐ కల్వ భాను ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఇదేం ప్రజా పాలన.. ఇదేం ఇందిరమ్మ రాజ్యం..

- ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు పెట్టాలి
- ఎమ్మెల్యే హరీష్ రావు, బీఆర్ఎస్ నేతల డిమాండ్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 12:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలని ఎమ్మెల్యే హరీష్ రావు, పలువురు బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొండాపూర్ లోని కోల్ల లగ్జూరీస్ గేటెడ్ కమ్యూనిటీలోని విల్లా నెంబర్ 61లో ఉంటున్న పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిన అనంతరం ఎమ్మెల్యేలు టి.హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్, పార్టీ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తదితరులు చేరుకుని మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాళ్లు, కోడి గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మందీ మార్బలంతో వచ్చి దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందనే విషయం తేటతెల్లమైందని తెలిపారు. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి భారీ కాన్వాయితో తరలివచ్చి అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబ, మాధవరం రంగారావు, పార్టీ నాయకులు వాల హరీష్ రావు, రవీందర్ యాదవ్, మారబోయిన రవి యాదవ్, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్, రోజా, పావని, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పాలన కాదు..గాడ్సే పాలన

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి హేయమైన చర్య
- తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ
- ఇందిరమ్మ రాజ్యమంటే అరాచకమా?
- అరికేపూడి గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి
- దాడికి సహకరించిన పోలీసుల పేర్లు పింక్ బుక్‌లో ఎక్కిస్తున్నాం
- వచ్చేది కేసీఆర్ పాలనే ..అందరి లెక్కలు తెలుస్తాం
- మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబర్12, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గాంధీ పాలన కాకుండ గాడ్సే పాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న,జీవన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు జరిపిన దాడి హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇందిరమ్మ హాయంలో దేశంలో ప్రకటిత ఎమర్జెన్సీ విధిస్తే రేవంత్ రెడ్డి




హయాంలో తెలంగాణ లో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. సిద్దిపేట లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి, ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావు తో సహా బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ రౌడీల దౌర్జన్యం, ఈ రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడులు రేవంత్ రెడ్డి సర్కారు దురాగతాలకు నిదర్శనమని ఆయన పేర్కొంటూ ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా? అని నిలదీశారు. కూకట్ పల్లి నుంచి గూండాలు, రౌడిసీటర్ల తో కలిసి 20 కార్లలో అరికేపూడి గాంధీ మిట్ట మధ్యాహ్నం వీధుల్లో స్వైరవిహారం చేస్తూ కౌశిక్ రెడ్డి పై హత్యాయత్నం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. గాంధీ జరిపిన దాడిని పర్యవేక్షించి రూల్ ఆఫ్ లా ఉల్లంఘనకు పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముగాసిన పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని ఆయన తెలిపారు. వచ్చేది కేసీఆర్ పాలనేనని అందరి లెక్కలు తెలుస్తామని ఆయన హెచ్చరించారు. అరికేపూడి గాంధీపై, ఆయన అనుచరుల పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పాడి కౌశిక్ రెడ్డి బ్రోకర్ నా కొడుకు..

- కోవర్టు రాజకీయాలు చేసిన చిల్లర గాడు
- తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 12:** బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే గాంధీ ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ చేయడంపై ఎమ్మెల్యే గాంధీ తీవ్రంగా స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ నా ఇంటి పైన జెండా ఎగరేస్తా అంటే చేతులు కట్టుకుని కూర్చున్నామా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులను తీసుకొస్తా అని బ్రోకరిజం చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆ పార్టీని భ్రష్టు పట్టించిన చిల్లర నా కొడుకు అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. నన్ను గెలిపించకుంటే చచ్చిపోతానని భార్యా పిల్లలను అడ్డం పెట్టుకొని గెలిచిన నీకు నా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కేసీఆర్ లేదా సహచర ఎమ్మెల్యేలు అడిగితే సమాధానం ఇస్తానని నీలాంటి చీటర్లకు నేను జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. నువ్వు నా ఇంటికి రాకపోతే నేనే నీ ఇంటికి వస్తానని, వాడికి నాకు మాటల యుద్ధం నడుస్తుందని వాడో నేనో తేల్చుకుంటానని ఎమ్మెల్యే గాంధీ హెచ్చరించారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# జేఎన్టీయూహెచ్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 , (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు మొమెంటులో అందించడం జరిగింది. 200కు పైగా విద్యార్థినులు పాల్గొన్నారు. ఆర్గనైజర్స్ శేషు శ్రీ మంచాల, చందన స్పందన సిరి, జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్, అనీష్, అర్జున్, శివ, కృష్ణ, బ్రహ్మం పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ నారాయణ



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాడవాడలా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాలతో పాటు గల్లీ, గల్లీ లతో పాటు, కాలనీ సంఘాలు, అపార్ట్మెంట్లలో కూడా శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందడి జోరుగా సాగుతోంది. తార్నాక లోని శ్రీ లక్ష్మీ రెసిడెన్సి లో జరిగిన వేడుకల్లో ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. నారాయణ తన కుటుంబంతో పాల్గొని శ్రీ విఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ లో జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో మహిళలంతా దాండియా నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పాపారాయుడు నగర్ గణేష్‌ని పూజల్లో పాల్గొన్న గొట్టె వెంకటేశ్వరావు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్‌పల్లి పాపారాయుడు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వర రావు సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సుభాష్ డివిజన్ సుభాష్ నగర్ కృషి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఆ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించిన సూరారం మార్కెట్ జై దుర్గా మాత దేవాలయ అధ్యక్షులు వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి పాలయాదగిరి పాల్గొన్నారు

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

- పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పటాన్ చెరు – నవభూమి ప్రతినిధి** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వస్తున్నారని అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. . విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీట్ల కోసం ప్రతిరోజు తల్లిదండ్రుల నుండి వినతి పత్రాలు వస్తున్నాయని, ఇది సంతోషకరమైన పరిణామం అన్నారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు పీపీ రాథోడ్, జెమిని కుమారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి వద్ద

# భారీగా పోలీసులు మోహరింపు

- ఎప్పుడు ఏం జరుగుతుందోనని పోలీసు వర్గాల్లో ఆందోళన



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12, (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్ లోని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి వద్ద భారీగా పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నాలుగు పోలీస్ స్టేషన్ల సిబ్బందితో పాటు ఎస్ఓటి పోలీసుల మోహరింపు చేపట్టారు. కాలనీ కి వెళ్లే రహదారులను బ్యారికెట్లతో మూసివేశారు. ఎమ్మెల్యే ఇంటికి వచ్చే వారిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నారు. ఎమ్మెల్యే గాంధీ ఇంటికి బిఆర్ఎస్ పార్టీ నేతలతో వస్తానని




పాడి కౌశిక్ రెడ్డి చెప్పడంతో ఉదయం నుండే పోలీసులు అలర్ట్ అయ్యారు. అదేవిధంగా కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద జరిగిన ఘటనను పునరావృతం కాకుండా పోలీసులు దృష్టి సారించారు. అరికెపూడి గాంధీ తన నివాసము నుండి పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి అనుచర గణంతో భారిగా తరలి వెళ్లడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలఎత్తాయి. దీంతో స్థానిక పోలీసులు గాంధీని హౌస్ అరెస్ట్ చేయడంలో విఫలమయ్యారని, హౌస్ అరెస్టు చేసి ఉంటే అంత పెద్ద ఎత్తున గొడవలకు దారి తీసేది కాదనే విమర్శలు రావడంతో ముందస్తుగా పోలీసు అధికారులు ఎలర్ట్ అయ్యారు. అదేవిధంగా పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి అరికెపూడి గాంధీ గురువారం అనుచరులతో వెళ్ళడం పై.. కౌశిక్ రెడ్డి గాంధీ నివాసానికి శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ అనుచరులతో పెద్ద ఎత్తున చేరుకొని ప్రెస్ మీట్ పెడతానని ఛాలెంజ్ విసరడం తో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికంగా పోలీసు వర్గాల్లో ఆందోళన నెలకొంది.

# శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు





**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో గణనాదుడిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అన్నదానం అనంతరం ఘనంగా గణనాదుడిని నిమజ్జన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వ్యవస్థాపకుడు కొత్వల్ హరికృష్ణ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, పాఠశాల సిబ్బంది హాజరైయ్యారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి సొంటి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం లో ఐదవ రోజు గణేష్ నవరాత్రుల సందర్భంగా 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ కాలనీలలో గణేష్ మండపంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న .టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విస్తృత వాహన తనిఖీలు, వాజేడు ఎస్సై ఆర్ హరీష్

**వాజేడు సెప్టెంబర్ 12 నవభూమి:-** మండల కేంద్రంలో వాజేడు ఎస్సై ఆర్ హరీష్ గురువారం విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా పాయబట్ల 163 జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించగా చెరుకూరు గ్రామానికి చెందిన మడప ప్రవీణ్ అను వ్యక్తి పల్సర్ ఎన్ఎస్ 200 టీజీ 035258 అను నెంబర్ నెంబర్ గల ద్విచక్ర వాహనంపై అతి వేగంగా రేస్ గా నడుపుతున్న వ్యక్తిని ఆపి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వేగంగా వెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. యువకులు ఎవరైనా వాహనాలను అతివేగంగా నడిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని వాజేడు ఎస్సై హెచ్చరించారు.

# అనుబంధ రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించనున్న సర్వేశ్వర ఫుడ్స్ లిమిటెడ్

■ ఇందు కొరకు ఎన్‌బిఎఫ్‌సిలతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రారంభించింది

**హైదరాబాద్, 12 సెప్టెంబర్(నవభూమి):** జమ్మూ కేంద్రంగా వ్యవసాయ-ఆహార రంగంలో వర్ధమాన సంస్థ అయిన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్, రైతులకు ఆర్థిక సహాయాన్ని పెంపొందించడానికి కొన్ని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలతో (ఎన్‌బిఎఫ్‌సి) వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించడం ఆనందంగా ఉంది. కంపెనీ సరఫరా గొలుసు యొక్క వెన్నెముక-మరియు వ్యవసాయ రంగంలో మెరుగుదలలను పెంచుతుంది. నాణ్యత మరియు కమ్యూనిటీకి నిబద్ధత యొక్క గొప్ప చరిత్రను గీయడం, సర్వేశ్వర్ ఫుడ్ లిమిటెడ్ దాని కార్యకలాపాలలో రైతులు పోషించే కీలక పాత్రను గుర్తిస్తుంది. ఈ కొత్త సహకారాలు అవసరమైన ఆర్థిక వనరులను అందించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు అవస్థాపనలో రైతులు పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ భాగస్వామ్యాల ద్వారా, సర్వేశ్వర్ ఫుడ్ లిమిటెడ్ వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు దాని సరఫరా గొలుసు యొక్క స్థిరత్వం మరియు వృద్ధిని నిర్ధారించడానికి ప్రయత్నిస్తుంది.

ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడానికి మేము మా విస్తృతమైన నెట్‌వర్క్ మరియు దీర్ఘకాల సంబంధాలను ఉపయోగించుకుంటున్నాము. ఎం బి ఎఫ్ సి లతో సహకరించడం ద్వారా, మా రైతులను శక్తివంతం చేసే మరియు వారి సామర్థ్యాలను పెంచే అవసరమైన వనరులను అందించడం మా లక్ష్యం. ఈ చొరవ మా సరఫరా గొలుసును పటిష్టం చేయడంలో, వ్యవసాయ సమాజానికి మద్దతు ఇవ్వడంలో కీలకమైన పురోగతిని సూచిస్తుంది మరియు సర్వేశ్వర్ ఫుడ్ లిమిటెడ్‌తో అనుసంధానించబడిన ప్రతి ఒక్కరూ సమిష్టిగా అభివృద్ధి చెందడమే కాకుండా సమిష్టిగా అభివృద్ధి చెందేలా చూస్తారు. సర్వేశ్వర్ ఫుడ్ లిమిటెడ్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి మరియు రైతుల జీవనోపాధిని పెంచడానికి అంకితం చేయబడింది. సంభావ్య ఎన్ బి ఎఫ్ సి భాగస్వాముల పురోగతితో మా సహకారంతో మరిన్ని అప్‌డేట్‌లను భాగస్వామ్యం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము.

# దేశం సుసంపన్న మేధావిని కోల్పోయింది

■ సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

■ సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత మండల నాయకులు చింతల యాదయ్య

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** కమ్యూనిస్టు దిగ్గజం భారతదేశ సుసంపన్న మేధావి సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో ఢిల్లీ ఏయిమ్స్ హాస్పిటల్ లో మరణించడం దేశంలోని పీడిత ప్రజానీకానికి సెక్యులర్ అభ్యుదయ భారత రాజకీయాలకు దేశ ప్రజలందరికీ తీరని లోటు అని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత మండల నాయకులు చింతల యాదయ్య లు అన్నారు. గురువారం ఘట్ కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రఘాడ సంతాపం తెలిపారు. జోహార్ ఏచూరి అమరహై ఏచూరి సాధిస్తాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం అంటూ నినాదాలు చేశారు వారు మాట్లాడుతూ... నేపాల్ లో కమ్యూనిస్టులను ఐక్యం చేయడంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్రను పోషించారని అన్నారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న పేద ప్రజల ప్రతినిధి కొనియాడారు. దేశం ఒక కమ్యూనిస్టు



దిగ్గజాన్ని కోల్పోయిందని వారి మరణం ప్రజాస్వామిక శక్తులకు కష్టజీవులకు తీరని లోటు అన్నారు. 1974లో విద్యార్థి ఉద్యమం ద్వారా విప్లవ రాజకీయాల వైపు వికసించిన పుష్పం అన్నారు. 1975 ఎమర్జెన్సీ కాలంలో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీని ఎదిరించి అరెస్ట్ అయ్యారని గుర్తు చేశారు. అనేక సంక్లిష్ట సమయాల్లో ఆయన గొప్ప మేధోసంపత్తితో పార్టీని నడిపించారని చెప్పారు. దేశంలో బిజెపియోతర లౌకిక శక్తుల ఏకీకరణకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని చెప్పారు ఆయన ఆశయాలను సాధించడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కే.అలివేల, జి.నాగమణి సిహెచ్.అరుణ గ్రామ శాఖ కార్యదర్శి సునీత దేవి, కే.రాజిరెడ్డి, కే.భారతమ్మ, బి.పార్వతమ్మ, బి.మహేందర్ రెడ్డి ధన ప్రమీల కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనా దినోత్సవ ఏర్పాట్లపై సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 , నవభూమి ప్రతినిధి** ఈనెల 17 వతేదీన నిర్వహించే ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారు ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రజా పాలనా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17 వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పబ్లిక్ గార్డెన్ లో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి గారి ప్రసంగం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. 17 న గణేష్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ, తగు మార్గాలను ముందస్తుగా తెలియచేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని



ప్రధాన కార్యాలయాలు, పర్యాటక భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవీ గుప్తా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, డీజీ ఫైర్ సర్వీసులు డీజీ నాగి రెడ్డి, జీఏడీ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, జీహెచ్ ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంత రావు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ త్రి గల్లీ కమిటీ వారి వినాయకుడి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ లో త్రి గల్లీ కమిటీ వారి వినాయకుడి నిమజ్జన శోభయాత్రను ముఖ్య అతిధిగా ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ స్వామి వారినీ దర్శించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. .ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, త్రి గల్లీ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### అన్నదానం కార్యక్రమంలో కెఎం ప్రతాప్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి, వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, కోశాధికారి పోతురాజు మహేందర్ కుమార్, నక్క ఫనింద్ర రాజు,గన్నబోయిన నర్సింగరావు, సురేష్, హర్ష, గుడ్డి శ్రీనివాస్, అన్నదాన దాత ఉప్పల భాస్కర్ నాయి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మగూడలోని డిఆర్ ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద

## విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన డి ఆర్ ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ర్యాగింగ్ భూతంగత నెలలో

8వ తరగతి విద్యార్థిని పదవ తరగతి విద్యార్థులు ర్యాగింగ్బ్రేక్ టైం లో తరచుగా విద్యార్థి పై దాడిపాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఫేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ధర్నా చేసిన తల్లిదండ్రులు, మద్దతు పలికిన ఏబీవీపీపేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో బండ్లగూడ కు చెందిన తల్లిదండ్రులు వారి కుమారుడిని రెసిడెన్స్ స్కూల్ లో జాయిన్ చేశారు. 8వ తరగతి చదువుతున్న బాలుడు (13) స్కూల్హాస్టల్లోఉంటూచదువుకుంటున్నాడు. గత నెల ఆగస్టు మెదటి వారంలో పదవ తరగతికి చెందిన పలువురు విద్యార్థులు తరచుగా ఈ బాలుడిని ర్యాగింగ్ చేస్తూ వస్తున్నారు. బ్రేక్ టైం, లంచ్, డిన్నర్ సమయాలలో ర్యాగింగ్ చేస్తూనే విద్యార్థిపై దాడి చేశారు.

మేనేజ్మెంట్ కు ఫిర్యాదు చేసిన తమ కుమారుడిపై పై తరగతి విద్యార్థులు రాగింగ్ చేస్తు కొడుతున్నారంటూ డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ హాస్టల్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ కు ఫిర్యాదు చేశారు బాలుడి తల్లిదండ్రులు. అయినప్పటికీ అటు హాస్టల్, పాఠశాల మేనేజ్మెంట్ ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. ఆగస్టు 15న సెలవులు రావడంతో ఇంటికి వచ్చిన బాలుడు తిరిగి 20వ తారీఖున పాఠశాలకు వెళ్లాడు. అప్పుడు బ్రేక్ టైం లో మరో మారు 10వ తరగతి విద్యార్థులు బాధితుడైన బాలుడు వద్దకు వచ్చి మా మీద ఎందుకు కంప్లైంట్ చేస్తున్నారు అంటూ మరోమారు దాడి చేశారు. ఈ క్రమంలో బాలుడి




ప్రైవేట్ పార్ట్స్ గాయమయ్యాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఫోన్ ద్వారా మరో మారు మేనేజ్మెంట్ కి కంప్లైంట్ చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో పేట్ బషీరాబాద్ పోలీసులకు తమ బాలుడిని పై తరగతి విద్యార్థులు రాగింగ్ చేసి దాడి చేస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

పాఠశాల ముందు ధర్నా చేసిన తల్లిదండ్రులు..ర్యాగింగ్ పేరుతో తమ పిల్లవాడిని గాయపరిచిన చర్య పై పాఠశాల యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో డిఆర్ ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తల్లిదండ్రులు పాఠశాల ముందు బేటాయించి ధర్నా చేశారు. వీరికి మద్దతుగా ఏబీవీపీ వారు కూడా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తరలించి బాధితుల వద్ద నుంచి ఫిర్యాదును స్వీకరించారు.

## టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** టీజి బీపాస్ (తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ వెరిఫికేషన్ సిస్టమ్) దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దాన కిషోర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. లేఅవుట్, భవన నిర్మాణాలకు ఆన్లైన్ ద్వారా నిర్ణీత గడువులో అనుమతులు ఇచ్చే టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కార పురోగతి పై సచివాలయంలో గురువారం ప్లానింగ్ అధికారులతో ముఖ్య కార్యదర్శి సమీక్షించారు. టీజి బీపాస్ దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా చేపట్టాలన్నారు.

దరఖాస్తుతో జత చేయాల్సిన ఏవైనా డాక్యుమెంట్ లు తక్కువగా ఉంటే ఆ విషయాన్ని దరఖాస్తుదారుడికి తెలియజేస్తూ తిరిగి అన్ని డాక్యుమెంట్ లతో దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ప్రస్తుత సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకూ టీఎస్ బీపాస్ కింద హెచ్ఎండిఏ, జి హెచ్ ఎం సిలకు వచ్చిన




దరఖాస్తులు వాటి పరిష్కార ప్రగతి పై తనకు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇకనుంచి ప్రతి శనివారం టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డి టి సి ఓ దేవేందర్ రెడ్డి, హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్ లు విద్యాధర్, రాజేంద్ర ప్రసాద్ నాయక్, జిహెచ్ఎంసిచీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ , ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటి సిటీ ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

- గొప్ప మనసు చాటుకున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భట్టు శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12 (నవభూమి ప్రతినిధి):** అనారోగ్యంతో బాధపడుతున్న మాల్ గ్రామానికి చెందిన గుడుగుంట్ల ముత్యాలు కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం చేసి యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భట్టు శ్రీనివాస్ తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా భట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి తోడు, నీడగా ఉంటూ వాళ్ళ కుటుంబంలో పెద్దన్నగా, కొడుకుగా ఉంటానని చెప్పారు. ప్రతి నిరుపేద కుటుంబంలో తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. పేదలకు సేవ చేసే గుణం అందరిలో ఉండదని, అది కొందరిలో మాత్రమే ఉంటుందని చెప్పారు. గుడుగుంట్ల ముత్యాలు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు ఆర్థిక సహాయం చేసిన భర్త శ్రీనివాస్



గొప్ప మనసుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జహంగీర్, విహెచ్పిఎస్ అధ్యక్షులు డేరంగుల ఈశ్వర్, హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ, చౌదర్ పల్లి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలు ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడితే సహించేది లేదు: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

## కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలీ



**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతి నిధి)** కేసీఆర్, బిఆర్ఎస్ నాయకులు మళ్ళీ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈరోజు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ని బతకొచ్చినోడు అంటూ దుర్భాశ లాడాడం అతని అవివేకానికే నిదర్శనం అన్నారు. గతంలో కేసీఆర్ ఆంధ్ర కు వెల్లి అప్పట్లో ఒక మంత్రి ఇంట్లో భోజనం చేసి అంతా కలిసి ఉండాలని చెప్పారు. అలాంటి కౌశిక్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు ఎందుకు మద్దతు ఇస్తున్నారు .ఇప్పటికైనా నగర వాసులు గమనించాలి.. బిఆర్ఎస్ నాయకుల అసలు రంగు బయటపడింది..బిఆర్ఎస్ కు నిజంగా తెలంగాణ అంతా కలిసి ఉండాలని ఉంటె, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి.. కాంగ్రెస్ పార్టీ పంథా అందరూ కలిసి ఉండాలి అన్నదే ఉద్దేశం అన్నారు.

# సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం



**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** ఢిల్లీలో ఆయన చదువుకుంటున్న రోజుల నుంచి లౌకిక శక్తుల ఐక్యతకు విశేష కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగా,ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ మాజీ సభ్యుడిగా సీతారాం ప్రజల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడని ఎంపీ వద్దిరాజు వివరించారు ఏచూరి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# వినాయక మండపాల సందర్శన, ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ బండారి మంజుల రవిందర్



**మేడిపల్లి, నవభూమి, సెప్టెంబర్ 12** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని సాయినాథ్ కాలనీ, విహారిక కాలనీల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపిన కార్పొరేటర్. పూజ కార్యక్రమంలో సుధాకర్, యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ నాయక్, కాలనీ మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన ధర్నా

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** ఒకటి ఆగస్టు 2024 తేదిన ఎస్సీ, ఎస్టీ కులాలను వర్గీకరణ చేయుటకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను అన్ని రాష్ట్రాలలో మెజారిటీ దళితులు, గిరిజనులు, మెజారిటీ పార్లమెంటు సభ్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా, బహుజన సమాజ్ పార్టీ, అధ్యక్షురాలు మాయావతి,సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్, లోక్ జనశక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్, ఆజాద్ భీమ్ ఆర్మీ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్, సమతా సైనిక్ దళ్, అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘాలు వ్యతిరేకస్తున్నారు. వారి అధ్యర్యంలో ఎస్సి, ఎష్టి రిజర్వేషన్ల వర్గీకరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని న్యూఢిల్లీలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, న్యూ ఢిల్లీ జరిగే నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజారు వద్ద ఎస్సీ రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్స్ తల్లమల్ల హసేన్, మేక వెంకన్న, యర్రమల్ల రాములు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకస్తూ గత నెల రోజులుగా దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు ఆందోళనలు జరుగుచున్నాని ప్రజల మనోభావాలను, అర్థం చేసుకొని రిజర్వేషన్ని వర్గీకరణ చేయరదని .సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి, ఎష్టి కులాల కుల



ఘన వెంటనే చేయాలనీ, అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలనీ, పెరిగిన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ పెంచాలని, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్స్ అమలు చేయాలనీ, బ్యాక్లాగ్ పోస్టు వెంటనే భర్తీ చేయాలనీ, అసన్మెంట్ భూములు ఎస్సి, ఎష్టి, నిరుపేదలకు పంపిణి చేయాలి, అత్యంత వెనుక బడిన కులం వారికీ ప్రత్యేక కార్యాచరణ చేసి వారికీ సమన్యాయం చేయాలని మనవి చేసినారు. ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సూర్యాపేట జిల్లా కన్వీనర్, కో కన్వీనర్స్, వీర్జాల వేణు బలరాం,అనుములపూరి జానకి రాములు, పిట్టల భాగ్యమ్మ, బొల్లెద్దు వినయ్, బోయిల అఖిల్, కట్ట సైదులు, కట్ల మురళి, జంగా కరుణాకర్, గాజుల నర్సయ్య, పంగ రెక్క సంజయ్, వల్లమల్ల ప్రకాష్, అనుములపూరి కృష్ణ, తుమ్మకొమ్మ విజయ్, అనుములపూరి భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి





**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవరెడ్డి చెప్పారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన గణేష్ నిమజ్జనం ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని హిందూ ముస్లింల ఐక్యత కృషి చేయాలని కోరారు గణేష్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మహారాష్ట్రలోని మహంకాలేశ్వర మఠం దీపకర్ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు 2023 కోర్టు ఆదేశాల ప్రకారమే ఈసారి హైకోర్టు ఆదేశాల ప్రకారం ఆడర్ ఇవ్వడం జరిగిందని , ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి నెక్లెస్ రోడ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు నిమజ్జనం చెరువులోనూ ఎంక్లేవ్ లోను నెక్లెస్ రోడ్ లో జరుపుకోవాలని ఆయన తెలిపారు ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని విగ్రహాదారులు పిఓపి విగ్రహాలకు వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు హైకోర్టు ఆర్డర్ ఇచ్చినందున ట్యాంక్ బండ్ పై విగ్రహాలు తీసుకొచ్చి నిమజ్జనం జరుపుకోవాలని ఆయన తెలిపారు హైదరాబాద్ ఎంపీగా పోటీ చేసిన మాధవి లత మాట్లాడుతూ బంజా ర నాల గురించి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవా లని,కాలుష్య నివారణ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు బంజారా నాలా లో వ్యర్థ పదార్థాలు వేయవద్దని హైందవ ధర్మాన్ని పాటించాలని ఆమె కోరారు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వారు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తుందని కార్యదర్శి రాజ వర్ధన్ రెడ్డి చెప్పారు

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**గురువారం రోజు హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో నూతనంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చెర్మన్ గా నియమించబడిన నూతి శ్రీకాంత్ గౌడ్ ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి సాలువలు పూల మాలలు పుష్ప గుచ్చములతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్టు న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, కామారెడ్డి, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు కొండగొని రవీందర్ గౌడ్, బండి నాగేశ్వర్ రావు గౌడ్, నిర్మల్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్ లు పాల్గొన్నారు అనంతరం అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే గత 10 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ గా ఉండి బీసీల ఐక్యత కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ను రాష్ట్ర వ్యాప్తంగా బలమైన నిర్మాణం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం కోసం పార్టీని బలమైన నిర్మాణం చేసిన నాయకులు నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు శ్రీకాంత్ గౌడ్ ఉద్యమ స్ఫూర్తిని చూసి రాష్ట్ర ముఖ్య మంత్రి



రేవంత్ రెడ్డి బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమిచడం జరిగింది అన్నారు నూతి శ్రీకాంత్ గౌడ్ ని చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కీ గౌడ కులస్తుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ చిన్న వయసులోనే బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడిన శ్రీకాంత్ గౌడ్ కి అవినందనాలు తెలుపుతూ మును ముందు మరిన్ని పదవులు పొంది ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు

### బండి రమేష్ సమక్షంలో కేక్ కటింగ్ చేసిన అభిమానులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ జన్మదినం సందర్భంగా గురువారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో జరుపుకున్నారు. అనంతరం బండి రమేష్ ను శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, కుక్కల రమేష్, వరహాల స్వామి, అస్లాం, నజీర్, నరేందర్, గోవింద్, రమణ, ఇతర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గొట్టేముక్కల పెద్ద భాస్కరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రామకృష్ణ వెల్ఫేర్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి నాయకులు గొట్టి ముక్కల పెద్ద భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హజరై గణపతి పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. కాలనీలో ఏర్పాటు చేసిన కూచిపూడి, భరతనాట్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కమిటీ సభ్యులు శ్రీధర్, సూర్యనారాయణ, చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, సూరిబాబు, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫండ్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర సరుకులు

**అశ్వాపురం సెప్టెంబర్ 12 నవభూమి:** లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం వారి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫండ్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర సరుకులు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్, పిడీజీలు సిహెచ్ శివప్రసాద్, అమృతవల్లి కోటేశ్వరరావు, బాలయ్య, డాక్టర్ కాప్రా మురళి, తీగల మోహన్ రావు, సోమిరెడ్డి, జిఎస్టి కోఆర్డినేటర్స్ అశ్వాపురం లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్ర పర్యటన





**హైదరాబాద్ సెప్టెంబర్ 12 , నవభూమి ప్రతినిధి** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్ర పర్యటనకు వచ్చింది. ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు.

కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం గురువారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డిఆర్ఎఫ్తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సి.ఎస్ కు సూచించింది.

విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందాలకు జరిగిన నష్టాన్ని వివరించారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను కేంద్ర బృందం పరిశీలించింది. ఆయా జిల్లాల్లో వర్షాల వల్ల జరిగిన అపార నష్టాన్ని వారికి ఈ ప్రదర్శనలో వివరించారు. వరద ప్రభావిత జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కేంద్ర బృందాలు పర్యటించి వరదల్లో చిక్కుకున్న వారితో సంభాషించడంతోపాటు జిల్లా యంత్రాంగంతోనూ చర్చలు జరుపుతాయి.

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె రామకృష్ణారావు, వికాస్ రాజ్, అడిషనల్ డిజి మహేష్ భగవత్, డిజి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో పట్టపగలు

# ఎమ్మెల్యే ఇంటిపై దాడి అమానుషం




**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ నగరంలో పట్టపగలు ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగింది మా కార్యకర్తలను గృహ నిర్భందం,అరెస్టులు చేశారు కానీ పైలెట్,ఎస్కార్ట్ ఇచ్చి మా ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ వాళ్ళను దాడికి పంపారు సిద్దిపేటలో నా క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది ఖమ్మంలో వరద భాధితుల పరామర్శకు వెళ్తే మాపై దాడి చేశారు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పింది గాంధీ కాదా...?

మా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేసి పోలీసులు ఏం చేస్తున్నారు కౌశిక్ రెడ్డిపై దాడి రేవంత్ రెడ్డి చేయించారు ఏసీపీ,సిఐను వెంటనే సస్పెండ్ చేయాలి కేసీఆర్ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు కాపాడారు పెట్టుబడులు స్వర్గధామంగా హైదరాబాద్ ను కేసీఆర్ చేశారు రాష్ట్రంలో శాంతిభద్రతలు అడుపుతప్పాయి హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటుంది హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయింది ఇది రేవంత్ రెడ్డి వైఫల్యం

రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ఏం చేయదలుచుకున్నారు రాష్ట్రంలో తొమ్మిది కమ్యూనల్ ఘటనలు చోటుచేసుకున్నాయి తొమ్మిది నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రతిష్టపాలు అయింది మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దు మాకు







తెలంగాణ ప్రజలు,హైదరాబాద్ ముఖ్యం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి విషయంలో స్పీకర్ స్పందించాలి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి మాటల్లో ప్రజా పాలన...రాహుల్ గాంధీ చేతుల్లో రాజ్యాంగం కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ మందలిస్తారా లేదా చెప్పాలి రాహుల్ గాంధీకి రాజ్యాంగంపై నమ్మకం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు కాంగ్రెస్ దోపిడీ,మోసాలు,ఆరు గ్యారెంటీల గారడీని దేశం మొత్తం వివరిస్తాము సైబరాబాద్ సీపీకి కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేస్తారు

# కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పై జరిగిన దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నాం పార్టీ పిరాయించిన ఎమ్మెల్యే గాంధీ యాదెచ్చగా వందలాది మంది తో వస్తే నిలువరించి అరెస్ట్ చేయాలిసిన పోలీసు లు రెడ్ కార్పెట్ వేసి దాడికి సహకరించ డం దుర్మార్గం, తెలంగాణ లో శాంతి భద్రతలు కరువయ్యాయి, ఎమ్మెల్యే పైనే దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటి, ప్రతిపక్షాల పై ప్రభుత్వ దాడి గా భావిస్తున్నాం, వెంటనే గాంధీ తో పాటు వచ్చిన గుండాలను అరెస్ట్ చేయాలి, రేవంత్ రెడ్డి ఎన్ని దాడులు చేసినా ప్రభుత్వ వైపల్యాలను ప్రజా క్షేత్రం లో ఎండగడుతాం, మీ దాడులు మాకు మరింత శక్తినీ ఇస్తాయి, తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు సరైన సమయం లో బుద్ధి చెబుతారని కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్ అన్నారు.

# కొనుగోలు చేసిన భూమిని హైడ్రా అధికారులు కూల్చివేశారు: డా. చుక్క







**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** గుట్టల బేగంపేట్ లోని సర్వే నెంబర్12, 12 ఏ ,13 కూటల బేగంపేట్ శేర్ లింగంపల్లి రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో 50 ప్లాట్ లను హైడ్రా అధికారులు కూల్చివేశారని డాక్టర్ చుక్క ప్రభయ్య ఆరోపించారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేము అంత ఉద్యోగస్తులు 24 ఎకరాలు లోకాయుక్త జస్టిస్ ఆవుల సాంబశివరావు వద్ద కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు మా భూమిని హైడ్రాధికారులు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా కూల్చివేశారని ఆయన ఆరోపించారు మేము భూకబ్జాదారులం కాదని మా భూమిని రెండు ఎకరాల నర భూమి కొందరు కబ్జా చేశారని 2019లో రీ సర్వే చేయాలని అధికారులను కోరుతున్నామని ఆయన చెప్పారు యు ఎల్ సి , ఎల్ ఆర్ ఎస్,ప్రాపర్ టాక్సీ, అధికారులకు ట్యాక్సీ చెల్లిస్తున్నామని ఎలక్ట్రిసిటీ బిల్స్ కూడా ఉన్నాయని వాటర్ బిల్స్ కూడా ఉన్నాయని, ప్రభుత్వ నిబంధన ల 236 మందికి ప్లాట్లు ఉన్నాయని, అందులో 50 మంది ప్లాట్లు రెండు ఇండ్లు 10 షెడ్లు కూల్చివేశారని ఆయన ఆరోపించారు రిటైర్డ్ ఉద్యోగస్తులు అంత కలిసి హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని వారు తెలిపారు ప్రభుత్వం తక్షణమే స్పందించి రీ సర్వే చేయించాలని ఆయన డిమాండ్ చేశారు సంఘం నేత రాజు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బాధితులు పలువురు పాల్గొని ప్రసంగించారు

# 28 నుంచి మథురలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర(బృందావన్) లో జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం తెలిపారు. గురువారం హైదరాబాద్ లో వారు మీడియాతో మాట్లాడుతూ, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు మథుర(బృందావన్)లో జరగనున్న ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ ప్రతినిధులతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్ ల సమావేశం కూడా జరుగుతుందని, దీనికి కాన్ఫడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియ కౌన్సిల్ గా మార్పు, డిజిటల్, సోషల్ మీడియా



ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు యాభై మంది జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, వీరంతా ఈనెల 27న బయలుదేరి 28వ తేదీన సమావేశాలకు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ యర్రమిల్లి రామారావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్స్ ఇతర సామాగ్రిని ఇయ్యాలని నిర్ణయించారు

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 12 (నవభూమి ప్రతినిధి),-** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్. వై ఆర్ సి(యూత్ రెడ్ క్రాస్). ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఖమ్మం,మహబూబాబాద్, తెలంగాణా, విజయవాడ జిల్లాల వరద ప్రభావిత జిల్లాల్లోని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు నోట్‌బుక్‌లను విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. ఐ ఆర్ సి ఎస్ (ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ, మాసాబ్ ట్యాంక్, కాబట్టి 3-6 నోట్ పుస్తకాలు, పెన్నులు మరియు పెన్సిల్ బాక్స్‌లు మరియు ఏదైనా ఇతర వస్తువులను విరాళంగా ఇవ్వాలని విద్యార్థులకు తెలియజేయాలని పాఠశాలల కళాశాలల కరస్పాండెంట్ల ప్రధానోపాధ్యాయులకు మా వినయపూర్వకమైన అభ్యర్థన. మేము అదే పుస్తకాలు మరియు స్టేషనరీలను వరద ప్రభావిత ప్రాంతాలకు పంపిణీ చేయవచ్చు.పాఠశాలల కళాశాలల యాజమాన్యం, పైన పేర్కొన్న గమనికను సర్క్యులేట్ చేయమని మరియు పైన పేర్కొన్న వాటిని సేకరించి 24 సెప్టెంబర్ 2024లోగా మా కార్యాలయానికి పంపమని సిబ్బందికి తెలియజేయండి.ఆ వస్తువులు తెలంగాణ రాష్ట్ర



గౌరవనీయులైన గవర్నర్ %ఒ% ముఖ్యమంత్రి మరియు కేంద్ర మంత్రి ద్వారా వరద ప్రభావిత ప్రాంతాలకు పంపబడతాయి. వారి సహకారం కోసం పాఠశాలల కళాశాలలకు సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది.

వివరాల కోసం:డాక్టర్ ఏస్ ఎం రాజేశ్వర్ రావు మేడ్చల్ జిల్లా చైర్మన్, ఐ ఆర్ సి ఎస్ 9177282405 ఎస్ నరసింహా రెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్మన్, ఐ ఆర్ సి ఎస్ 9949095400మామిడి భీమ్ రెడ్డి చైర్మన్, హైదరాబాద్. జిల్లా. బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. %ూష్ట్ర:9491883595,9493388460

# బహుదూర్ పల్లిలో కబ్జాకు గురైనా బోబ్బాఖాన్ చెరువు


- పట్టించుకోని రెవెన్యూ -ఇరిగేషన్ అధికారులు,
- బిఆర్ ఎస్ హయాంలో బోబ్బాఖాన్ మాయం
- చెరువు విస్తరణం 38 ఎకరాలు.. ప్రస్తుతం ఎంత ఉందో తెలియని పరిస్థితి
- బిఆర్ఎస్ హయాంలో కుంటను మాయం చేసి,పాట్లు చేసి, కోట్లు కోట్టేశాడు



**కుత్బుల్లాపూర్( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోగత బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చాలా చెరువులు కుంటలు నాళాలు కబ్జాలకు గురైపోయిన సంగతి తెలిసిందే....

దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి కి సంబంధించిన బొప్పా ఖాన్ అతి పెద్ద చెరువు, చెరువుకు సంబంధించిన కట్టు కాలువలు బఫర్ ఎఫ్టిఎల్ కూడా అప్పటికే పూర్తిగా కబ్జాలకు గురై అయ్యాయి.. 2013 హెచ్అ ఎం డిఎ అధికారుల సర్వే ప్రకారంఈ చెరువు దాదాప 38 ఎకరాల 9, గుంటల భూమి. ప్రస్తుతం ఈ చెరువు 20ఎకరాల భూమి లేదు పూర్తిగా కబ్జాలకు గురైంది హైడ్రా అధికారులు స్పందించి ఈ చెరువుకు సంబంధించిన కుంటలు (1) సందయకుంట విస్తీర్ణం 5 ఎకరాలు (2) పీర్జాది కుంట విస్తీర్ణం 2 ఎకరాల 18 గుంటలు (3)నేరెళ్లకుంట విస్తీర్ణం 2 ఎకరాల 14 గుంటలు.. కానీ గత ప్రభుత్వంలో అధికారుల అండతో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి నాయకులు , కట్టు కాలువలు కుంటలు నాళాలు





పూర్తిగాకబ్జాలకు గురైపోవడం జరిగింది ఒక నాయకుడు అయితే ఏకంగా ఒక కుంటను,మాయం చేసి ఫ్లాట్లుగా చేసి పేద ప్రజలకు అమ్ముకోవడం జరిగింది దీనికి తోడు అధికారులు అకుంటలో పర్మిషన్లు డోర్ నంబర్ లు ఇవ్వడం విడ్డూరం . కట్టు కాలువలు కబ్జా కావడంతో ఒక చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమౌతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోనీ కబ్జాదారుల పై చర్యలు తీసుకొని చెరువును రక్షించాలనీ కాంగ్రెస్ నాయకులు కోరారు.

# అందెల శ్రీరాములుకు బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం



**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**బాలాపూర్ గణనాథుడి ఉత్సవ కమిటీ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ కి ఆహ్వానం పలికింది గురువారం రోజు సాయంత్రం 6:30 గంటలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని తీసుకొని నియోజకవర్గం భాజాపా ప్రజా ప్రతినిధులతో ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణపయ్యను దర్శించుకుంటామని ఉత్సవ కమిటీ ఛైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి కి,అందెల తెలిపారు ఎంతో ప్రత్యేకతమైన బాలాపూర్ భారీ గణనాథుని లడ్డు మహా ప్రసాదం ప్రపంచ ప్రసిద్ధి గాంచి దశాబ్దాలుగా వాటి విశిష్ట తగ్గకుండా ఉత్సవ కమిటీ కాపాడుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు అందెల ఈ కార్యక్రమంలో నవార్ శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం సంపత్ రెడ్డి, సమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జూరాల ప్రభాకర్, రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# కాలేజీ టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రి అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందజేత



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 12 (నవభూమి ప్రతినిధి )** ఈ రోజు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యాలయములో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) కాలేజీ పుస్తకాలు కొనలేని పరిస్థితులలో ఉన్న శ్రీ మీర్జా మొహసిన్ బేగ్ కుమార్తె అయినా కుమారి షాహిస్తా బేగ్ కు కాలేజీ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు స్టేషనరీ సామాగ్రి మొత్తము అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తన స్వర్గీయ తల్లితండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా ఎందరో పేద విద్యార్థులకు స్కూలు మరియు కాలేజీ ఫీజు చెల్లిస్తున్నామని అంతేకాకుండా వారికీ కావలసిన స్కూల్ యూనిఫారంలు, పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని అందచేస్తున్నామని తెలిపారు సమాజములో పేద ప్రజలకు సహాయపడడము తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నదని, వారి దీవెనలు తన ఎదుగుదలకు తోడుపడ్డాయని తెలిపారు ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి ఎస్ విక్రమ్ కుమార్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, కోశాధికారి జే బాలరాజ్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్, పూర్వ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# దుగ్గినేని రామారావు మృతి చాలా బాధాకరం

**ఏనుకూరు, నవభూమి సెప్టెంబర్ 12:** దుగ్గినేని రామారావు మృతి చాలా బాధాకరమని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన దుగ్గినేని రామారావు బుధవారం సాయంత్రం తన పొలం కు నీళ్లు పెట్టేందుకు కరెంట్ మోటర్ వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంట్ వైరు కాలుకి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే శ్రీరామగిరి గ్రామానికి వచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు గొప్ప వెంకటేశ్వరావు, మండల నాయకులు మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరావు, తాళ్లూరి నవీన్, నల్లమల శివకుమార్, యంద్రాతి శీను, వద్దే రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

■ గెలుచుకున్న భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ యువకులకు డిసిసి కోటిరెడ్డి టోపి అందజేత




**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ఐపిఎస్ సూచన మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలిసింగ్ , ఫ్రెండ్లీ పోలిసింగ్ లో భాగంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో దుండిగల్ పిఎస్ పరిధిలోని రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు, పోలీస్ ఉద్యోగులు, ప్రెస్ సోదరులు పలు గ్రామాల, కాలనీల యువకులు పాల్గొన్నారు. మొత్తంగా 10 రోజులు నిర్వహించిన ఈ ఈవెంట్ లో 14 జట్లు పాల్గొనగా భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ గండిమైసమ్మ యువకుల టీమ్స్ ఫైనల్లో తలపడగా భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ యువకుల జట్టు ఫైనల్ ట్రోఫీ ని గెలుపొందారు. అనంతరం గెలుపొందిన జట్టు కి ముఖ్య అతిధిగా పాల్గొన్న డిసిసి కోటిరెడ్డి ట్రోఫీని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను, కాలనీల ప్రజలను పోలీసులతో స్నేహ పూర్వకంగా ఉంటూ, ఒకరికొకరు సహకరించుకునేందుకు ఇటువంటి టోర్నీలను నిర్వహస్తున్నామని తెలియజేసారు. ఈ టోర్నీ నిర్వహణకు సహకారం అందచేసిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ , ఎస్ఐ లు రామ్మోహన్ రెడ్డి , శంకర్ డిఐ సతీష్ , భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.






























# బిఆర్ఎస్ కు ఆంధ్ర వాళ్ల ఓట్లు, నోట్లు కావాలి కానీ వాళ్లపై ప్రేమ లేదు: బండి రమేష్



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 12( నవభూమి ప్రతినిధి )**బండి రమేష్ గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడాతూ బిఆర్ఎస్ కు ఆంధ్ర వాళ్ల ఓట్లు, నోట్లు కావాలి కానీ వాళ్లపై ప్రేమ లేదు..రెండు రాష్ట్రాలుగా విడిపోయి కలిసి ఉందామని అన్న కేసీఆర్ ఇప్పుడు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు..కౌశిక్ మాట్లాడిన అంశాలను తీవ్రంగా ఖండిస్తున్నాము.. కౌశిక్ అభ్యంతర వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి..రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మంచి ప్రజాపాలన సాగుతుంటే ఓర్వలేక ఇలా రెచ్చిగొడుతున్నారు..కేసీఆర్ ఈ అంశాలపై స్పందించి క్షమాపణ చెప్పాలి అని అన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గాంధీ భవన్ మీడియా సమావేశం



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 12( నవభూమి ప్రతినిధి)** గాంధీ భవన్లో మీడియతో మాట్లాడుతూ కునా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికైనా నగర వాసులు బిఆర్ ఎస్ నాయకుల అసలురంగు బయటపడింది ..బిఆర్ఎస్ కు నిజంగా తెలంగాణ అంత కలిసి ఉండాలంటే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి..కాంగ్రెస్ పార్టీ పంథా అంత కలిసి ఉండాలి అన్నదే. బీ ఆర్ ఎస్ పార్టీ పే ఫైర్ కేసీఆర్, బిఆర్ ఎస్ నాయకులు మళ్ళీ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుంది. ఈ రోజు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ని బతకొచ్చినోడు అంటూ దుర్భాశ లాడరు.. గతంలో కేసీఆర్ ఆంద్ర కు వెళ్లి అప్పట్లో ఒక మంత్రి ఇంట్లో భోజనం చేసి అంత కలిసి

# అగ్రిటెక్ కెమికల్స్‌పై ఎస్ఓటి పోలీసులదాడి





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నీ అగ్రిటేక్ కేమికల్ కంపెనీపై ఎస్ఓటి పోలీసుల దాడి చేసి,నకిలీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అగ్రికల్చర్ అధికారి యాదగిరి ఫిర్యాదు మెరకు నిర్వాహకుడు సదాశివారెడ్డి పై జీడీ మెట్ల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏచూరి మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య సంతాపం

**అశ్వాపురం సెప్టెంబర్ 12 నవభూమి:** సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య సంతాపాన్ని ప్రకటించారు.

విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలంగా నిలిచారని, అనేక ప్రజా, కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని, దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగాడని అన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయం, హరిత భవిష్యత్తు కోసం లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చర్యలు







**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నవభూమి ప్రతినిధి-** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, ప్రముఖ ఆర్గానిక్ వ్యవసాయ నిపుణుడు హరి ప్రసాద్ వారి బృందంతో కలిసి, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఆర్గానిక్ వ్యవసాయం ప్రాముఖ్యతను పరిచయం చేయడం కోసం కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానాలు మరియు రైతుల సహాయానికి ప్రతి ఒక్కరిని ప్రేరేపించడం మా లక్ష్యం.

**ముఖ్యాంశాలు:**

1. ఆర్గానిక్ వ్యవసాయంపై ప్రత్యేక వర్క్‌షాపులు:

– హరి ప్రసాద్ నడిపిన వర్క్‌షాపుల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు సహజంగా పంటలు ఎలా సాగు చేయాలో నేర్చుకుంటారు. సేంద్రియ ఎరువులు, ప్రకృతి వనరులను ఉపయోగించి మట్టి సిద్ధం చేయడం వంటి విషయాలను చర్చిస్తారు.

2. కిచెన్ గార్డెన్ ఉద్యమం:

– హరి ప్రసాద్ మార్గదర్శకత్వంలో తల్లిదండ్రులను సొంతంగా కూరగాయలను పెంచే ప్రయత్నాలకు ప్రోత్సహిస్తున్నాం. ఇంట్లోని చిన్న స్థలాల్లో సులభంగా సేంద్రీయ కూరగాయలు ఎలా పెంచాలో హరి ప్రసాద్ అమూల్యమైన సలహాలు ఇస్తారు.

3. రైతులకు సహాయం:

– ఆర్గానిక్ వ్యవసాయం వల్ల రైతులకు ఎంత ఉపయోగకరమో, సేంద్రియ పద్ధతుల ద్వారా వాతావరణానికి ఎలా మేలు జరుగుతుందో హరి ప్రసాద్ గారు వివరించనున్నారు. రైతులను ప్రోత్సహించేలా పిల్లలకు ఆర్గానిక్ వ్యవసాయం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో పాల్గొనాలనే ఆలోచనను పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం.

4. విద్యార్థుల భాగస్వామ్యం:

– హరి ప్రసాద్ బృందంతో కలిసి మా విద్యార్థులు స్కూల్ గార్డెన్‌లో నేరుగా మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం నేర్చుకుంటారు. ఇది వారిలో పర్యావరణ బాధ్యతను పెంపొందిస్తుంది.

ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, పిల్లలు సుస్థిరతకు సంబంధించిన పరిజ్ఞానాన్ని పొందుతారు. పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరం కిచెన్ గార్డెన్ మొదలుపెట్టండి. సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన, హరిత భవిష్యత్తుకు అడుగు పెట్టుదామనా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ యాజమాన్యం పేర్కొంది.

# పారిశుద్ధ్యం కార్మికులకు హెల్త్ క్యాంపు



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు, మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది, ఇతర సిబ్బందికి, ఈఎస్ఐ హాస్పటల్ వారి భాగ్యస్వామ్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించినారు, అందరికీ బీపీ షుగర్ ఇతర టెస్టులు ఇమ్మిడియట్గా చేయించడం జరిగింది, వాటికి తగిన మందులను ఇవ్వడం జరిగింది, దీర్ఘకాలిక వ్యాధులకు కొంతమందిని గవర్నమెంట్ ఈఎస్ఐ హాస్పిటల్కు రిఫర్ చేయడం జరిగింది, అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని కమిషనర్ చెప్పారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్ సునంద ఈఎస్ఐ హాస్పటల్ డాక్టర్లు సిబ్బంది, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, అంజయ్య, వార్డ్ జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# మండల కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

**ములకలపల్లి సెప్టెంబర్ 12 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో పంచాయితీ ఆఫీసులో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కృష్ణా రావు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు..





# ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు

## టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి** :కమ్యూనిస్ట్ యోధుడు, సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వ్యక్తిగత సన్నిహితులు సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరం భారత రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేశారు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడి, ప్రజాస్వామిక హక్కులు, విలువలతో పాటు పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం తపించిన గొప్ప వ్యక్తి ఏచూరి ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ఆయన మరణం పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతని తెలియజేయడం జరిగింది

# ఏచూరి మృతిపట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సంతాపం



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి) కొత్తగూడెం:** సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని ప్రకటించారు. విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలంగా నిలిచారని, అనేక ప్రజా, కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని, దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగాడని అన్నారు. బలమైన రాజకీయ నాయకున్ని దేశం కోల్పోయిందని, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు

# హైదరాబాద్‌లో నోట్ బుక్స్, స్టేషనరీ,వరద రిలీఫ్ మెటీరియల్స్ కలెక్షన్ డ్రైవ్



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 12 (నవభూమి ప్రతినిధి)** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 12 సెప్టెంబర్ 2024న శాంతినికేతన్ హైస్కూల్, దూద్ బౌలి హైదరాబాద్‌లో నోట్ బుక్స్ / స్టేషనరీ/వరద రిలీఫ్ మెటీరియల్స్ కలెక్షన్ డ్రైవ్‌ను నిర్వహించినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ బీమ్ రెడ్డి తెలిపారు

# విద్యుదాఘాతంతో రైతు మృతి

**ఏన్కూరు, నవభూమి, సెప్టెంబర్ 12 :** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ బాదావత్ రవి తెలిపిన వివరాలు ప్రకారం శ్రీ రామగిరి గ్రామానికి చెందిన దుగ్గినేని రామారావు బుధవారం సాయంత్రం సమయంలో తన పత్తి చేను మరియు వరి పొలం కు నీళ్లు పెట్టేందుకు కరెంట్ మోటర్ వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంట్ వైరు కాలుకి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవి కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.


## తమ విలువైన కస్టమర్లను గౌరవించటం కోసం ముత్యాల నగరిలో ఒక

# ప్రత్యేక వేడుకను నిర్వహించిన మిఆ బై తనిష్క్









**ఖైరతాబాద్ సెప్టెంబర్ 12 (నవభూమి ప్రతినిధి)** తమ విలువైన కస్టమర్లను గౌరవించటం కోసం ముత్యాల నగరి లో ఒక ప్రత్యేక వేడుకను నిర్వహించిన మిఆ బై తనిష్క్ భారతదేశంలో ఎక్కువమంది అభిమానించే ఫైన్ జ్యువెలరీ బ్రాండ్‌లలో ఒకటైన, మిఆ బై తనిష్క్, హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని జోరా బార్ అండ్ కిచెన్‌లో ప్రత్యేకమైన వేడుకను నిర్వహించింది. మిఆ బై తనిష్క్ నేషనల్ సేల్స్ అండ్ రిటైల్ హెడ్ శ్రీ రాజీవ్ సి మీనన్ సమక్షంలో బ్రాండ్ పై అమిత విశ్వాసం కలిగిన కస్టమర్ లు హాజరైన ఈ కార్యక్రమం , హైదరాబాద్ నగరంలో తమ ప్రతిష్టాత్మకమైన కస్టమర్లను వేడుక చేయటానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను వెల్లడి చేసింది.బ్రాండ్ యొక్క లక్ష్యంతో సమానంగా ఉన్న కాస్మోపాలిటన్ ప్రొఫైల్‌తో పాటు, భారీ స్థాయి జెన్ జెడ్ మరియు మిలీనియల్ కస్టమర్ బేస్ కలిగిన హైదరాబాద్ , మిఆ బై తనిష్క్ కు ఒక ముఖ్యమైన మార్కెట్. ఆధునికత మరియు సంప్రదాయాల సమ్మేళనంగా , ప్రధాన సాంకేతికత మరియు కన్సల్టింగ్ హబ్‌గా నగరం యొక్క హోదాతో కలిపి, దక్షిణ భారతదేశంలో మిఆ యొక్క వ్యూహాత్మక విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన భాగం.బతుకమ్మ, దసరా మరియు దీపావళి వంటి వేడుకలతో సహా పండుగల సీజన్ సమీపిస్తున్నందున, మిఆ బై తనిష్క్ ఆకర్షణీయమైన మరియు ట్రెండీ ఆభరణాలతో కస్టమర్లు పండుగ స్ఫూర్తిని పొందేందుకు సహాయం చేస్తోంది. హైదరాబాద్ వినియోగదారులు మాడ్యులర్ మరియు లైట్ వెయిట్ డిజైన్‌ల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు, ఇవి సొగసైన ఇంకా రోజువారీ ధరించే ఆభరణాల కోసం నగరవాసుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తూనే ఫ్లెక్సిబిలిటీని అందిస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ధరించిన ఆభరణాల విస్తృత సమ్మేళనం , పండుగ సందర్భాలు మరియు రోజువారీ ధారణ, రెండింటికీ తగిన రీతిలో వుండే విభిన్నమైన ఆభరణాలతో కస్టమర్‌ల అవసరాలను తీర్చటానికి బ్రాండ్ యొక్క సంసిద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో మిఆ బై తనిష్క్ నేషనల్ సేల్స్ అండ్ రిటైల్ హెడ్ శ్రీ రాజీవ్ సి మీనన్ మాట్లాడుతూ "మిఆ బై తనిష్క్ కు కీలకమైనమార్కెట్‌అయినహైదరాబాద్‌లో ఈ కార్యక్రమంను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది. మేము చేసే ప్రతి పనికి మా కస్టమర్‌లు కీలకంగా ఉంటారు మరియు అద్భుతమైన ఆభరణాలు మరియు అసాధారణమైన అనుభవాన్ని అందించడంలో మా నిబద్ధతను ఈ కార్యక్రమం వెల్లడి చేస్తుంది. మా కస్టమర్‌లు మిఆ డిజైన్‌లలో ర్యాంప్‌పై ఆత్మవిశ్వాసంతో నడవడాన్ని చూడటం వారితో మేము ఏర్పరచుకున్న బలమైనఅనుబంధాన్నిప్రతిబింబిస్తుంది. నగరం అంతటా 10 ప్రత్యేకమైన స్టోర్‌లతో, మేము మా కార్యకలాపాలను బలోపేతం చేయడం మరియు ప్రాధాన్యమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్‌గా మారడంపై దృష్టి సారించాము. హైదరాబాద్ కస్టమర్లు సరికొత్త ట్రెండ్‌లు మరియు డిజైన్‌ను కోరుతూ ముందుకుసాగుతున్నారు. వారు ఆధునికతతో సాంస్కృతిక వైభవాన్ని మిళితం చేసే ఆభరణాలకు విలువనిస్తున్నారు మరియు నగరంలోని మా ప్రియమైన కస్టమర్‌ల అభిరుచులకు అనుగుణంగా ఆభరణాలను అందిస్తుండటం పట్ల మేముసంతోషిస్తున్నాము"అనిఅన్నారు.హైదరాబాద్ లోని మిఆ కస్టమర్‌లు, మిఆ కమ్యూనిటీలోని ఇతరులతో పాటు మిఅ యొక్క తాజా కలెక్షన్లను ప్రత్యక్షంగా వీక్షించటానికి ఈ సాయంత్రం ఏకీకృత కేంద్రంగా పనిచేసింది. కస్టమర్లు మిఆ యొక్క ఆభరణాలను అలంకరించుకున్నారు మరియు మిఆ మహిళల నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించేలా – నమ్మకంగా, స్టైలిష్‌గా మరియు తమ మూలాల గురించి గర్వంగా ఉంటూ ర్యాంప్‌పై నడిచారు.సంవత్సరాలుగా, బ్రాండ్ యొక్క డిజైన్ భాష స్వతంత్ర మరియు స్వీయ-వ్యక్తీకరణ కలిగిన యువతుల కోసం విస్తరించింది. వినియోగదారులు బ్రాండ్ డిజైన్ ఫిలాసఫీకి కేంద్రంగా ఉన్నారు. మినిమల్ నుండి గ్లామరస్ వరకు, జ్యామెట్రిక్ నుండి మరింత ఫ్లూయిడ్ డిజైన్‌ల వరకు వినియోగదారుల కోసం అనేక రకాల డిజైన్‌లు ప్రదర్శించారు.

# ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డికి స్వాగతం

## ■ ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**రుద్రంపూర్ సెప్టెంబర్ 12 నవభూమి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా వచ్చిన సందర్భంగా సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలోని, ఏరియా వర్క్ షాప్ వచ్చిన సందర్భంగా వారికి శాలువా, బొకేతో ఘన స్వాగతం పలికిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్ టియుసి నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు సొంతింటి పథకం మరియు ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన అంశాలపై పార్లమెంట్లో మాట్లాడతానని, సింగరేణిలో ఉద్యోగులకున్న సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడతాన ని ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. ఐ ఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ,సింగరేణి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఎలక్షన్స్ ఏదైనా సరే విజయం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంతోనే, ఎలక్షన్లలో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్మిక సమస్యలను అధికమించుటలో ఐ ఎన్ టి యుసి ముందు వరుస లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళ మురళి, నాగ సీతారాములు, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ బోడ శంకర్, టి.అనిల్, చీకటి కార్తీక్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు,కార్యకర్తలు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు

## ఏకాదంతుడికి పూజలు



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** ముషీరాబాద్ లోని శక్తి వినాయకుని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు నగేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు విఘ్నాలు అన్ని తొలగి సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుని కోరుకున్నారు,గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి వివిధ ప్రాంతాల్లో విభిన్న ఆకృతుల్లో మండ పాలను ఏర్పాటు చేసి, రంగురంగుల విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరిం చారు వేదమంత్రోచ్ఛారణల మధ్య వినా యకుని విగ్రహాలను సాంప్రదాయబద్ధంగా ప్రతిష్టించి పూజలు చేపట్టారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆక ట్టుకుంటున్నాయి భజన బృందాల ఆధ్వ ర్యంలో భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయించి భక్తిగీతాలు ఆలపిస్తున్నారు జాగరణ కార్యక్రమాలతో మండపాలు సందడిగా మారుతున్నాయి రాత్రి స్వామి వారి పూజల అనంతరం అన్న దానం, తీర్థప్రసాదాల వితరణ చేపడుతున్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కుత్బుల్లాపూర్‌లోనే నిర్వహించాలి

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సీపీఐ చేసిన అనేక పోరాటాల వల్ల మెడికల్ కాలేజ్ ను కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది, ఇక్కడ మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం భవనం లేదని నేడు ఇతర ప్రాంతాలో మన పేరుతో నిర్వహించడం దురదృష్టకరమని కావున వెంటనే స్థానిక శాసనసభ్యుడు వివేకానంద మెడికల్ కాలేజ్ మన ప్రాంతంలో నే ఉండేలా చర్యలు చెప్పటలని డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లోనే మెడికల్ కాలేజ్ సాధన కొరకు అన్ని రాజకీయ పక్షాలతో సమావేశమ్ నిర్వహించి పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అధికారంలో ఉన్న నాయకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల గతంలో జగతగిరిగుట్ట కు మంజూరు అయ్యిన ఎస్సీ,ఎస్టీ గురుకుల విద్యాలయం తరలిపోవడం, మళ్ళీ ఇప్పుడు మెడికల్ కాలేజ్ పోవడం జరిగిందని ఇప్పటికైనా అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యుడు హరనాథ్,ప్రజానాట్యమండలి జిల్లా, మండల అధ్యక్షుడు ప్రవీణ్,బాబు,కార్యదర్శి భాస్కర్,మండల కోశాధికారి సదానంద్, కార్యదర్శి సహదేవరెడ్డి, సీపీఐ నాయకులు దప్పు రామస్వామి,సామెల్,ఇమామ్, ప్రభాకర్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని నవరాత్రి ఉత్సవాల

**నవభూమి/కుత్బుల్లాపూర్,** రంగారెడ్డి నగర్ డివిజన్ విజయ్ నగర్ కాలనీ లో పోచమ్మ ఆలయం దగ్గర ఉన్న మండపం లో గణనాధుని నవరాత్రి ఉత్సవాల భాగంగా ఈ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.









## ఆపదలో ఉన్నవారికి శ్రీరామరక్ష సీఎంఆర్ఎఫ్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన బాలుడు టి.చందు తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ బాధితులకు రెండు లక్షల రూపాయల ఎల్వోసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ రావ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేపీ.వెంకటేష్ గౌడ్, బసవరాజు, ప్రభాకర్ గుప్తా, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి, కుమార్ యాదవ్, నరసింహ యాదవ్, వెంకటేష్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**కుత్బుల్లాపూర్( నవభూమి ప్రతినిధి )** నియోజకవర్గంలో 125 131 డివిజన్లో నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్, జర్నలిస్ట్ కాలనీలో వినాయకుని మండపాలన దర్శించుకుని అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి 125 గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ,128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ , 132 డివిజన్ అధ్యక్షులు పులి బలరాం ,రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సులోచన ,జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రవర్తి , ప్రగతి నగర్ అధ్యక్షులు నరేందర్ చౌదరి డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్ కార్యదర్శి ఆటో శీను ,తదితరులు పాల్గొనడం జరిగింది.









